భోగభాగ్యాల భోగి



బత్తలపల్లి: ఓ ఇంటి ముందు భోగి మంటలు వేసిన దృశ్యం

ధర్మవరం, కదిరి, పుట్టపర్తి, రాప్తాడు నియోజకవర్గాల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శనివారం తెల్లవారుజామున వీధుల్లో భోగి మంటలు వేశారు. ఇళ్లలోని పాత వస్తువులు వేసి, భోగి మంటల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. మహిళలు ఇళ్ల ముందు కల్లాపి చల్లి, ముగ్గులు వేసి రంగులు తిద్దారు. ముగ్గుల మధ్య గొబ్బెమ్మలు పెట్టి, పూజలు చేశారు. పలుచోట్ల రేగు పళ్లు, బంతిపూల రెక్కలు, చిల్లర నాణేలు, చెరుకు గడ్డల ముక్కలను చిన్నారులపై వేసి, దిష్టి తీశారు. చిన్నారులు గాలిపటాలు ఎగురవేస్తూ సందడి చేశారు. గాండ్లపెంట మండల పరిధిలోని వేపరాల పంచాయతీ బోయపల్లి తిరుమల దేవుడి ఆలయంలో పూజల అనంతరం భక్తులు స్వామి గొడుగులతో మెరవణి నిర్వహించారు. సమీపంలోని తిరుమల కొండపైకి వెళ్లి రాత్రంతా భజనలు, పూజలు చేసి జాగరణ చేశారు. - సాక్షినెట్‌వర్క్‌:



ఓడీచెరువు: అయ్యప్ప ఆలయంలో అఖండ జ్యోతి వెలిగిస్తున్న దృశ్యం



ధర్మవరం అర్బన్: ధర్మవరంలో..



గాండ్లపెంట: మెరవణితో తిరుమల దేవుడి కొండపైకి వెళుతున్న భక్తులు

సీఎం జగన్‌తోనే సంక్షేమం

- ఆయనే సీఎంగా కొనసాగాలి
- పథకాలు పారదర్శకంగా అందుతున్నాయి
- గడప గడపకూ మన ప్రభుత్వంలో లబ్ధిదారుల హర్షం



పక్కా గృహ నిర్మాణాలకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

నల్లమాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో పథకాలు పారదర్శకంగా అందుతున్నాయి. ఆయనే మళ్లీ సీఎంగా కొనసాగాలని లబ్ధిదారులు అన్నారు. జగన్‌కు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మండలంలోని పాతబత్తలపల్లి సచివాలయం పరిధిలోని పుల్లగూరపల్లి, తోలేటిపల్లి గ్రామాల్లో శనివారం ఎమ్మెల్యే ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే.. నవరత్నాల్లోని పథకాలను వివరించారు. ఆయా కుటుంబాలకు చేకూరిన సంక్షేమ పథకాల లబ్ధిని చెబుతూ బుక్‌లెట్లను అందజేశారు. రైతు భరోసా, అమ్మ ఒడి, ఆసరా తదితర సంక్షేమ పథకాలు అందుతున్నాయా అంటూ ఆరా తీశారు. అన్ని పథకాలు సకాలంలో అందుతున్నాయంటూ రైతులు, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు సంతోషంతో తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాల ద్వారా ఒక్కో కుటుంబానికి ఒకటికంటే ఎక్కువ సంక్షేమ పథకాలు వర్తించి దాదాపు రూ.10 లక్షల వరకూ లబ్ధి చేకూరిందన్నారు. ఏ గడపకు వెళ్లినా వైఎస్ జగన్ పాలనపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. మళ్లీ జగనే సీఎం కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. ఆయా గ్రామాల్లో పలువురు లబ్ధిదారులకు మంజూరైన జగనన్న పక్కా గృహాలకు భూమి పూజ చేసి, ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు. పలువురు అనారోగ్య పీడితులను పరామర్శించి ఆర్థికసాయం అందించారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను అధికారుల ద్వారా అక్కడికక్కడే పరిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేత దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ మాసే రెడ్డెమ్మ, జెడ్పీటీసీ ఎస్.రామచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కుళ్లాయినాయక్, డుంగావత్ రమేష్‌నాయక్, నరసింహ మూర్తి, శివారెడ్డి, మధుసూదన్ రెడ్డి, కొక్కంటి హనుమంత రెడ్డి, రామకృష్ణారెడ్డి, డీలర్ కొక్కంటి శ్రీనివాసరెడ్డి, నారప రెడ్డి, రామప్ప, జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



ఈ ఫొటోలో కన్పిస్తున్న మహిళ పేరు వై.రత్నమ్మ. మండలంలోని పుల్లగూరపల్లి గ్రామం. ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల ద్వారా ఈమె కుటుంబానికి రూ.3,27,000 లబ్ధి చేకూరింది. అమ్మ ఒడి, పింఛన్, సున్నావడ్డీ, జగనన్న తోడు తదితర పథకాలు బాగున్నాయని రత్నమ్మ హర్షం వ్యక్తం చేసింది. జగనన్న ప్రభుత్వంలో తమలాంటి పేదలకు ఎంతో మేలు జరుగుతోందని చెప్పింది ముందు కూడా వైఎస్సార్‌సీపీ, వైఎస్ జగన్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.

కల్పలతా రెడ్డి సేవలు అభినందనీయం



ఎమ్మెల్యే సిద్దారెడ్డి, ఎమ్మెల్సీ కల్పలతారెడ్డిని సన్మానించిన దృశ్యం

కదిరి అర్బన్: ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆడిటోరియంలో వైఎస్సార్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలిగా ఎంపికైన ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డిని ఆ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి హాజరై మాట్లాడారు. కల్పలతారెడ్డి కృష్ణా, గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నిక కావడం ఎంతో గర్వకారణమన్నారు. పార్టీ బలపరుస్తున్న పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులైన రామచంద్రారెడ్డి, వెన్నపూస రవీంద్రారెడ్డికి తొలి ప్రాధాన్యతా ఓటును వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు. అంతకుముందు రామచంద్రారెడ్డి, వెన్నపూస రవీంద్రారెడ్డి తదితరులు ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌టీఎఫ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జంషీద్, సత్యసాయి, అనంతపురం జిల్లాల అధ్యక్షులు గోవింద్‌రెడ్డి, శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంద్రప్రసాద్, సుదర్శన్ రెడ్డి, శివయ్య, మోహన్‌రెడ్డి, జమీర్ గంగాధర్, ఎంఈఓ చెన్నకృష్ణ, జెడ్పీటీసీ రాధాబాయి, కౌన్సిలర్లు మురళీ ,షబ్బీర్, దాదాపీర్, ఇలాహీ, నాసిర్, తలుపుల వైస్ సర్పంచ్ డీకే బాబు, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కులశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

నగదు పురస్కారం అందజేత

కనగానపల్లి: మండలంలోని వేపకుంటలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన ఎనుములపల్లి జట్టుకు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి తరఫున స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, నిర్వాహకులు రూ.12 వేల నగదు అందించారు. రన్నర్స్‌గా నిలిచిన వేపకుంట జట్టుకు రూ.6 వేలు అందజేశారు.

ఉచిత సామూహిక వివాహాలు

కదిరి అర్బన్: కదిరి తాలూకా పరిధిలోని నిరుపేద ముస్లింల ఉచిత సామూహిక వివాహాలకు ఈనెల 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ చీఫ్ ఖ్వాజీ అబ్దుల్ మన్నాన్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వధువు, వరుడి ఆధార్‌కార్డులు, రేషన్‌కార్డు, ఫోటోలు, ఎస్‌ఓసీ జిరాక్స్ కాపీలతో పాటు ఇద్దరి ఫోటోలు అందజేయాలన్నారు. వివరాలకు 9440361782 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

సంక్రాంతి శుభాకాంక్షలు



ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి: నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి శనివారం ఓ ప్రకటనలో సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగి మంటలు, రంగవల్లులు, పండుగ తెచ్చే సంబరాలతో ప్రతి ఇంటా ఆనందాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసరెడ్డి, ఆ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డా.బత్తల హరిప్రసాద్, ఏపీపీఎస్సీ సభ్యుడు డా.జీవీ సుధాకర్‌రెడ్డి వేర్వేరుగా శుభాకాంక్షలు తెలిపారు.

కమనీయం.. గోదాదేవి కల్యాణం

ధర్మవరం అర్బన్: లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయంలో ధనుర్మాసం చివరి రోజు శనివారం గోదాదేవి రంగనాయకుల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ సుబ్రహ్మణ్యం దంపతుల సమక్షంలో అర్చకులు వేదమంత్రాల నడుమ గోదాదేవికి కల్యాణం జరిపించారు.

తెప్పోత్సవానికి ఆహ్వానం



జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

నల్లచెరువు: మండల పరిధిలోని పంతులచెరువులో ఈనెల 17వ తేదీన జరగనున్న తెప్పోత్సవానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మను వైఎస్సార్‌సీపీ నాయకుడు బసిరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి శనివారం అనంతపురంలో ఆమె నివాసంలో కలిసి ఆహ్వానించారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, బీసీ సెల్ నాయకుడు లక్ష్మీపతియాదవ్, వైఎస్సార్‌సీపీ నాయకులు రమణారెడ్డి, కరీం పాల్గొన్నారు.























